

ఒక్క ముక్కలో చంద్రశేఖరం సావిత్రిని ప్రేమించాడు. అదీ ఏమిటి—'తొలిచూపు' కన్నా ముందుగానే ప్రేమించాడు. అంటే అది మామూలు రకం ప్రేమలమీద కొన్ని ఆకులు ఎక్కువ చదువుకున్నటువంటి ఒకటోరకమైన ప్రేమ !

మొదటి ముక్కలోనే సంగతి అర్థమై పోయినా అది ఎట్లా జరిగిందో తెలుసుకోకపోతే బావుండదు!

ఒకనాటి ఉదయం స్నానంచేసి డాబామీద నించుని సావిత్రి జుట్టు ఆరబెట్టుకుంటూ వుంటే—రెండు తల వెంట్రుకలు గాలికి ఎగిరి, గాల్లోంచి ఎగిరి, ఆ మార్గాన తాను సైకిలుమీద పోతున్న చంద్రశేఖరం చొక్కాకు కొట్టుకుని కాస్సేపు అక్కడే నివాసం ఉండి తర్వాత జేబులో పడ్డాయి ఈ తతంగం అంతా శేఖరానికి తెలియక పోలేదు. తాను మాంచి జోరులో పోతూవుండగా రెండు తల వెంట్రుకలు తనను తాకటం అతను ప్రత్యక్షంగా చూశాడు. తీసి దూరంగా పారేదాం అని తెగ ప్రయత్నించాడు. కుడిచెయ్యి వదిలి వాటిని తియ్యబోతే, సైకిలుబండి బాలెన్సు తప్పి, ప్రక్కనే పోతున్న జట్కాబండిని కొట్టుకోబోయింది. అట్లా ఆ ప్రయత్నం విఫలమైంది. ఇంక మళ్లీ ప్రయత్నిస్తే తాను 'సైకిలు నృత్యం' చేస్తున్నట్టు ఈ బాటసారులంతా అనుమానించి, ఆగిపోయి, చూసి, తనను తెగ మెచ్చేసుకోవటంలో కూడా పడవచ్చును. అంచాత తల వెంట్రుకలు తీసి పారెయ్యటం కోసం తాను నడివీధిలో ఉచితంగా ఇంత 'నృత్య ప్రదర్శనం' ఇవ్వటం అనవసరం ! కాకపోయినా అవి వచ్చిన గాల్లోనే తిరిగి వెళ్లిపోతాయని సంబాళించుకున్నాడు. ఐతే అవి పోలేదు—శేఖరం జేబులో మకాం చేశాయి. శేఖరం మహా చిరాకుపడ్డాడు. వెనకా ముందూ చూసుకోకుండా, తా నెవరయినదీ తెలుసుకోకుండా ఈ తలవెంట్రుకలు తన జేబులో దూరేటంత హక్కు గలవి ఎట్లా ఐనై ? తన ఇంటి గుమ్మం చేరుతూనే సైకిలు ఆపి, కోపంగా జేబులో చెయ్యిపెట్టి ఆ వెంట్రుకలను నిష్కర్షగా బయటకు లాగాడు లాగుతూనే అవతల విసిరె—య్య .... లే .... దు ..! చెయ్యి బ్రేక్ వేసింది ఆ తలవెంట్రుకలను గాని అతను అటు పారేస్తే కథే లేదని ఆ వేలికి తెలుసు. శేఖరం ఆ కేశద్వయాన్ని విస్మయంతో చూశాడు—"అహో ! ఇవి తల వెంట్రుకలా ! ఏమిటింత పొడుగుగా వున్నాయి. ఇవి

# రంపి కొండల రంపు

ముఖములను కూడా వెదజల్లుతున్నవి. ఆహా! ఈ కేశములే ఇంత అందముగా నున్నవే. ఇవి ధరించిన ఆ వదతి ఎట్టి అందగత్తెయో కదా! ఆ లలన ఎట్టి సుకుమారియో గదా!"

శేఖరం ఆ రెంటినీ చేతులో వేసుకున్నాడు. సైకిలు నౌఖరుకు నప్పజెప్పి 'స్టాండు' వెయ్యమని ఆజ్ఞయిచ్చి చరచరా లోపలకు పోయి శయనాగారం చేరి, పాత గుడ్డపీలిక ఒకటి తీసి తలకు కట్టుకుని పందిరి మంచంపై పవ్వళించాడు! అతనికి ఒకటే ఆలోచన! ఆ కేశరాజము లెవరివో తెలుసుకోవాలి. తెలుసుకొని ఆ మనోహారిని వివాహం చేసుకోవాలి. అంతదాకా ఈ 'తలకట్టు' విప్పకూడదు. అంతలోనే శేఖరం ఆ కట్టు తీసి గట్టుమీద పెట్టేశాడు. ఎందుకంటే, శ్మశానవాటికలో హరిశ్చంద్రుడల్లే ఈ తలగుడ్డతో రాకు వెళ్లి ఆ అంగనను చూస్తే ఆమె నవ్వి చక్కా లోపలకు పోయి తలుపేసుకుంటుంది. కాక పోయినా ఆమెను వివాహం చేసుకునేంతవరకూ మాత్రం అసహ్యకరమైన ఈ 'రాజమకుటం' తన కెందుకు?—

శేఖరం నాన్నమ్మ భోజనానికి లెమ్మంది. 'నాకు ఆకలి లేదు', అన్నాడు. 'తలనొప్పా' అందామె. అతను మాట్లాడలేదు. తల నొప్పయితేనే కట్టుకుంటారా యేమిటి ఈ కట్టు! కాటికాపరిగా జీవించినంతకాలం హరిశ్చంద్రుడు కట్టుకున్నాడంటే అతనికి తలనొప్పనా అర్థం! .... నా [illegible] ఎందుకో తన కది కట్టుకోవా లనిపించి.

"నేను తిన్ను" అన్నాడు.

నాన్న కానొచ్చాడు—బతిమాలాడు

"నాకొద్దు" అన్నాడు.

ఈ కుమారరత్నం అలుగుతున్నాడని వాళ్ళ కర్థమైంది గాని, ఎందుకో మాత్రం కాలేదు.

"నే నెవరిమీదా అలగలేదు. నా మనస్సేం బాగు లేదు. నన్నిట్లా ఒంటరిగా ఉండనివ్వండి. మీరు వెళ్లండి.... వెళ్లండి ...." అని గభాలున లేచి చరచరా వెళ్లి దభాలున తలుపులు మూసేశాడు. మూసేసి వెనక్కు తిరిగి చూడగా వాళ్లిద్దరూ లోపలే కనుపించారు. శేఖరం క్రూరంగా చూసి వెళ్లి మంచంమీద పడ్డాడు. 'ఈ ముసలి దంపతుల్నిద్దర్నీ కైదు చేయించి బందిఖానాలో పారేయించాలి' అని కూడా అనుకున్నాడు. ఇలా కాస్సేపటిదాకా భార్యాభర్తలిద్దరూ అక్కడే నిలచి, నెమ్మదిగా తలుపు గడియ తీసుకుని బయటికి వెళ్లిపోయారు.

శేఖరం ఆ తలవెంట్రుకలను మరోసారి చూసి

(కథ—[illegible] పేజీ చూడండి)





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన చర్యనుగురించీన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1 4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP 13) Jullundar City.




పాపాల్ సింగ్ మ్యాన్యుఫేక్చరింగ్ కం. ప్రైవేట్ లి. పోస్టు బాక్సు 1766, బొంబాయి / పోస్టు బాక్సు 9104, కలకత్తా / పోస్టు బాక్సు 2732, మద్రాసు / పోస్టు బాక్సు 440, న్యూ ఢిల్లీ.

TEL ISDW/G/2


(9-వ పేజీ తరువాయి)

లించగా అవి ఇంకా అందంగా కనిపించాయి. నొక్కు నొక్కుల జుట్టులోవి! తలవెంట్రుకంత సన్నమైనవి! ఇన్నాళ్లయి ఆ వీధిలో తిరుగుతున్నా ఎప్పుడూ తారసిల్లనివి! ఆమె ఎవరో! . శేఖరం లేచి వెళ్లబోయినాడు. కడుపులో బావురుమంది. ఆకలి .. ఆకలి వేస్తున్నది! 'ఇంత అన్నం తినేసి వెళ్లి చూద్దునా—అన్నానికి రాను—ఆకలి లేదు అన్నానుగా—అంటేనేం ఇప్పుడు ఆకలైంది.'

శేఖరం తలగుడ్డ విప్పి పారేసి, నెమ్మదిగా వంటింట్లో ప్రవేశించాడు

"సరే పెట్టు—తినకపోతే నీకు కోపం

అన్నాడు ఉద్ధరిస్తూ. తొందరగా లేచి వాళ్లమ్మ వెండికంచం వేసి అన్నీ వడ్డించింది. తిన్నంత తిని, పారేసినంత పారేసి, ఇన్ని నీళ్ళు తాగి లేచి వెళ్లి చెయ్యి కడుక్కున్నాడు. కడుక్కున్న చేతులు తుడుచుకోకుండానే వెళ్లి సైకిలుమీద లంఘించాడు . ... సైకిలు డిటెక్టివ్‌గారి మోటారు సైకిల్లా ... ఇందాకటి స్థలం వచ్చింది. శేఖరం ఆగాడు .... ఒక కాలు మాత్రమే కింద పెట్టాడు అటూ ... చూశాడు .... ఒకప్రక్క దాబా కనిపించింది . రెండోప్రక్క మామూలు చిన్న యిల్లు! చిన్న యింట్లోకి తొంగి చూశాడు. ఎవరో ముసలాడు దగ్గుతూ అరుగుమీద కనిపించాడు 'ఛా' అనుకున్నాడు ఆ భువనైకసుందరి చచ్చినా ఈ పూరి కొంపలో నివసించదు. ఈ దాబా యిల్లే అయి ఉండాలి. పైగా తలవెంట్రుకలు ఎగిరి రావటానికి దాబా ముఖ్యం కూడాను. ఆ యింటి ముందుదాకా వచ్చాడు. వీధి గుమ్మంలో ఓ అబ్బాయి ఓ అమ్మాయి ఆడుకుంటున్నారు.

"ఇదిగో అబ్బాయీ, అమ్మాయీ—మాట" అన్నాడు శేఖరం నెమ్మదిగా.

వాళ్ళు రాగానే వాళ్ళ నోళ్లల్లో పిప్పరమెంట్లు పెట్టినట్టు—చెయ్యి పెట్టి తీసేసి—

"నే నడిగినదానికి సమాధానం చెబితే యిస్తాను. ఇట్రా ..." అని వాళ్లను దూరంగా తీసుకుపోయాడు

"మీ రిద్దరూ ఏమవుతారు ?"

"ఇతను మా బాబ్బీ" అంది పిల్ల.

"అది సరే, ఏమవుతారూ అని."

వాళ్ళ కర్థం ఐనట్టు లేదని అతనే తెలుసుకున్నాడు.

"మీ అక్కయ్య ఏం చేస్తోంది ?"

"నాకు అక్కయ్య లేదు" అంది పిల్ల.

"నీకు ?"

"లేదుగా" అన్నాడు పిల్లాడు.

కొంపదీసి అమ్మ కాదుగద! శేఖరం అమాంతం సైకిలెక్కి పారిపోదా మనుకున్నాడు.

"మీ యింట్లో ఎవరెవ రుంటారు ?"

"మా అమ్మ .... నాన్న మరేమో ....... తాతయ్య . వీన్ని ... "

"ఆహా. పెళ్ళి—నా పెళ్ళికి చిన్నాన్న ఉన్నాడా? అదే మీకు చిన్నాన్న ఉన్నాడా ?"
"లేదుగా. వస్తాట్ట" అన్నాదా అమ్మాయి నవ్వగా.

అది అర్థమైంది శేఖరానికి. 'రక్షించావుగదురా నా తండ్రి చిన్నవాడ వంటూ' అనుకున్నాడు. తో అలా తను యిద్దరికే యిచ్చి ఏదన్నా కొనుక్కోండి అన్నాడు. వాళ్ళు వెళ్ళాక మళ్ళీ సందేహం ఒకటి వచ్చిపడింది. 'లేదుగా, వస్తాట్ట' అంటే ఇంకో పూర్వుంది కాదుగదా ! కాకపోయినా ఎవడన్నా ఉన్నాడేమో ! ....

వీధి గుమ్మంలో ఆకులు పారేసిన చప్పుడైంది చప్పున చూశాడు—మెరుపల్లే తళుక్కుమంది! శేఖరం గుండెలు కొట్టుకున్నాయి. ఆమే ! సందేహం లేదు. 'ఈ తలవెంట్రుకలు మీవిలా ఉన్నై. పారేసుకున్నారు' అని వెళ్ళి యిచ్చేస్తే ? నవ్వుతుంది ఏమో, 'ఎందుకు తీశావు నువ్వు ?' అని తిడితే ? శేఖరానికి తోచలేదు. ఎట్లా? ఆమె ఎవరు? .... పెళ్ళయిందా లేదా ... కాకపోతే పేరూ అవీ ఏమిటి ? .... ఇవన్నీ తెలుసుకోవాలి. ఇంక అక్కడుండటం దుర్లభంగా తోచింది. సైకిలెక్కి సరాసరి యిల్లుచేరి, మళ్ళా పడకగది చేరాడు.

"నాన్నా—చంద్రం — అట్లా ఉన్నావేం" అన్నాడు తండ్రి—వస్తూ.

"ఎట్లా ఉన్నానూ — బాగానే ఉన్నాను నాకేం పిచ్చెత్తలేదు — నేనేం ప్రేమలోనూ ఇరుక్కోలేదు. మామూలుగానే ఉన్నాను. ఎందుకో చిరాగ్గా ఉన్నాను. అంతే" అన్నాడు శేఖరం. శేఖరం తండ్రి వెళ్ళిపోయాడు. తను ఎన్ని అడిగినా వీడిట్లా వెర్రిగా వాగుతాడు గాని, సంగతి చెప్పడని, శేఖరం బెస్టు ఫ్రెండయిన రామ్మూర్తికి కబురుచేశాడు—రామ్మూర్తి ద్వారా సంగతి లాగాలని.

తండ్రితో మాట్లాడాక, శేఖరం దగ్గర కొచ్చాడు రామ్మూర్తి.

"ఏం జరిగిందిరా ?" అన్నాడు రామ్మూర్తి.

"ఏమీ జరగలేదనే"

"ఏం జరగాలని ?"

రామ్మూర్తిని కూచోపెట్టుకుని జరిగిన విషయం అంతా చెప్పాడు శేఖరం "ఎట్లాగయినా నువ్వు వివరాలు లాగాలి. నా మనస్సు మనస్సులో లేదు. నాకు జీవించే ఆశ లేదు. నా జీవితం దుర్భరమైపోతుంది. నా కెందుకీ బ్రతుకో ? సారా సీసాలు తాగుతూ ఎక్కడెక్కడో తిరుగుతాను రామ్మూర్తీ—నన్ను రక్షించు" అన్నాడు శేఖరం భోరున

"నేను కనుక్కుంటానులే. విచారించకు" అని లేచాడు రామ్మూర్తి.

ఆ సాయంత్రానికే రామ్మూర్తి వివరాలు తీసుకొచ్చాడు. ఆ అమ్మాయి పేరు సావిత్రి — పెళ్ళికాలేదు — సంబంధాలు చూస్తున్నారు. — ఇంటర్ చదువుతూ ఆపేసింది — పెద్ద స్థితిమంతురాలు కాదు !

"డబ్బుదేముందోయ్ — నీ మనస్సు కలిసింది, అదే చాలు" అన్నాడు రామ్మూర్తి.

"అది చాలదు పెళ్ళో ?" అన్నాడు శేఖరం.

"మాట్లాడదామా."

"[illegible]"

ఆ మర్నాటి ఉదయం లేస్తూనే సైకిలుమీద సావిత్రి వీధిలో తిరగబోగాడు శేఖరం. తానీ సైకిలు మీద నుంచి పోతూవుంటే, సావిత్రి తనో సైకిలు ఎక్కి ఎదురుగా వస్తూ తన సైకిలును ఢీకొట్టాలి. తాను 'సారీ' అంటాడు ఆమె తలవూపి. అని వెళ్ళిపోతూవుంటే ఆమె, 'నెవర్‌మైండ్' అని అదోలా చూస్తూ అక్కడే ఉండిపోతుంది! అందుకని, ఏడు గంటలు మొదలుకొని పది గంటల దాకా ముమ్మారు నూరు ట్రిప్పులు కొట్టాడు. పదో గంట ప్రాంతంలో సావిత్రి డాబామీద కనిపించింది. శేఖరం చూశాడు. సావిత్రి చూసింది. ఇదే వాళ్ళు మొదటిసారి చూసుకోవటం. తొలి చూపులోనే ప్రేమించాలని ఆమె చూపు అటు తిరక్కుండా, ధణాల్‌మని ప్రేమించేశాడు—పైగా మరింత ! మామూలుగా సావిత్రి వెళ్ళిపోయింది .... ఈడురోమని శేఖరం సైకిలూ వెళ్ళిపోయింది.

"ఇదండీ సంగతి. మీరు మరి వెనకా ముందూ చూడకుండా వాడికి పెళ్ళి చెయ్యాలి. లేకపోతే వాడు గొడవ చేస్తాడు" అన్నాడు రామ్మూర్తి, సంగతంతా శేఖరం తండ్రి దగ్గర వెల్లడించి.

ఇంటి యజమానురాలు :- (పని మనిషితో) ఏమేవ్! ఆ పింగాణీ ప్లేట్లు కాస్త జాగ్రత్తగా పట్టుకెళ్ళు.

పనిమనిషి :- ఫరవాలేదమ్మగారూ! ఇవి తేలికే. పడినా నా కాలుకేం దెబ్బ తగలదులెండి.

వి. వి. రమణారావు (విశాఖపట్నం)

"వాళ్ళెవరో, కుల మేమిటో, గోత్ర మేమిటో, ఆస్తిపాస్తు లేమిటో ...."

"ఓ పక్కనించి మీ ఏకైక కుమారరత్నం బెంగటిల్లిపోతూవుంటే మీరింకా కులగోత్రాలు, ఆస్తిపాస్తులూ అంటూ కూచోండి. నాకేం".

"అయితే తప్పదా ?"

"తప్పదు, మీరయినా వెళ్ళండి, వనిషి నయినా పంపించి మాట్లాడించండి." ఆతర్వాత శేఖరం తండ్రి భార్య దగ్గర విషయం అంతా చెప్పి—

"ఇదే సంగతి మనం మరి వెనకా ముందూ చూడకుండా వీడికి పెళ్ళి చెయ్యాలి. లేకపోతే వాడు గొడవ చేస్తాడు" అన్నాడు.

"వాళ్ళెవరో, కుల మేమిటో, గోత్రమేమిటో ఆస్తిపా ."

"ఓ ప్రక్కనుంచి మన ఏకైక కుమార రత్నం బెంగటిల్లిపోతూఉంటే నువ్వింకా కుల గోత్రాలూ ఆస్తిపాస్తులూఅంటూ కూచో, నాకేం!"

"అయితే తప్పదా."

"తప్పదు. నే వెళ్ళి మాట్లాడి వస్తాను" అని లేచాడు

"మనం మగపెళ్ళివారం. మన మెట్లా పోతామండీ ?"

అదీ సాయింటే సవరించింది ముసలాయన.

"ఏనా అటువంటివన్నీ ఆలోచిస్తూ కూచోటానికి ఇది సమయంకాదు కాబోలే" అన్నాడు.

"ఐతే పురోహితుని పంపండి" అన్నదామె పూజా తట్టి.

"ఆఁ, అదన్నా ఎంపేద్దాం. మనం వెళ్ళితేనే కదా మగపెళ్ళివారం వెళ్ళినట్టు" అంటూ లేచి పురోహితుని కోసం కబురుచేశాడు ముసలాయన.

శేఖరం పడకగది. శేఖరం దిగులుగా జుట్టు దువ్వుకోకుండా అద్దం ముందు కూచొని అద్దంలోకి చూసుకుంటూ ఉండగా అద్దం వెలవెలబోయింది. 'సావిత్రీ' అన్నాడు అద్దంలోకి చూస్తూనే. 'ఊఁ' అని వినిపించింది. వెనక్కు తిరిగాడు—సావిత్రి ! పొద్దున్న డాబామీద ఏ భంగిమలో ఎట్లా కనిపించిందో అట్లాగే—అట్లాగే—కనిపించింది. శేఖరం 'సావిత్రీ' అంటూ లేచి తక్షణ వెళ్ళి ఆమెను కౌగలించుకున్నాడు. కౌగలించుకున్న వెంటనే సావిత్రి కోటుస్టాండుగా మారిపోయింది ! 'సావిత్రీ' అని అరిచాడు. ఇంకో మూల కనిపించింది సావిత్రి పకపక నవ్వుతూ. ఈసారి అటు వెళ్ళి 'సావిత్రీ' అని మళ్ళీ కౌగలించుకున్నాడు. అంతలోనే సావిత్రి పూలు పెట్టుకునే పొడుగాటి గాజుకుండీలాగా మారిపోయింది. మారిపోవటమే కాదు — శేఖరం కౌగిలికి ఆ పూల కుండీ నేలమీద పడి ముక్కముక్కలైపోయింది — '—భగిలె తునాతునకలై.....' అని శేఖరం మంచంమీద కూలబడ్డాడు.

"నాయనా, లే బాబూ. పురోహితుడు వెళ్ళాడు. అయ్యో—ఈ కుండీ ఎవరిట్లా పగలగొట్టారు?" అంటూ వాళ్ళమ్మ వచ్చింది.

"ఏ కుండీ అమ్మా ?" అంటూ శేఖరం లేచి, చూసి—"ఇంకెవరు ? పనిమనిషే ఐ ఉంటుంది. దానికి మరీ పొగరెక్కువైంది. దీని కిట్లా కాదు. చెప్తాను. దాన్ని పిలిచి ముందు ఆ పెంకులన్నీ ఏరి బయట పారెయ్యమను. అమ్మా వో ప్లాను ఉంది. ఇప్పుడే దాన్ని అడక్కు. ముందు పారేయనీ. తర్వాత చెప్తాను దీని సంగతి ! అమ్మా!" అన్నాడు.

మర్నాడు సాయంత్రం రామ్మూర్తి శేఖరం ఇంటికి రాగా తల్లిదండ్రు లిద్దరూ విచారగ్రస్తులై కనిపించారు. ఒకప్రక్క తల పట్టుకుని కూచుని ఉన్న తండ్రీ, ఇంకోమూల గోడకు జేరబడి ఉన్న తల్లీనూ.

"ఏమయిందండీ ?" అన్నాడు ఆత్రుతగా రామ్మూర్తి.

"ఏం చెప్పమంటావోయ్, వాడేమో అట్లా ఉన్నాడు—సంగతేమో యిట్లా ఉంది" అన్నాడు ముసలాయన.

"ఎట్లాఉంది ?"


"సావిత్రి మన శేఖరం కంటె వో సంవత్సరం పెద్దది బాబూ పైగా ఆమెకు పెళ్ళి నిశ్చయం అయిపోయిందట కూడాను"

"ఆఁ!" అన్నాడు రామ్మూర్తి.

"ఆఁ!" అన్నాడు తండ్రి.

"ఈ సంగతి చెబితే నా పసివాడు ఏమై పోతాడు ? వాడి మనస్సు ఎంత క్షోభ పడుతుందో, ఇంత చిన్న వయస్సులోనే వాడికి కష్టా

రిస్టువాచీ రు.7-8-0కే!



మా షైన్ సిస్టంలో వాటర్ ప్రూఫ్
17 జ్యూయల్సు, రేడియం డైలు
10 సం॥గములు గ్యారంటీ కల వాచీ
రు. 7-8-0 కే పొందండి.
పోస్టేజి రు. 1-8-0 అదనం.
నచ్చకున్న సైకం వాపసు.
MURUGAN WATCH CO.,
VELPUR (W.G) A. P.

పెప్స
లోక ప్రసిద్ధయిన
గొంతు



మరియు
గుండె
బిళ్లలతో
రొమ్ము పడిశెము
త్వరితంగా నివారించ బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సతో త్వరితంగా నివారణ యగును. పెప్సను చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే చర్యను జరుపునట్టి ... అందరికి మనకర అవిరులను అస్వాదించండి.



పెప్స
గొంతు మరియు
గుండె బిళ్లలు
మందుల వ్యాపారు
లందరి వద్దనూ
దొరకును
ఇ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-56-TEL
హోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
8G, సైనప్ప నాయకన్ వీధి, మద్రాసు-1

# చంద్రశేఖరుని కథ

లెందుకు తీసుకొచ్చావురా నారాయణమూర్తీ" అన్నది తల్లి.

"ఏ నారాయణమూర్తి ? మా స్నేహితుడేనా ?" అన్నాడు రామ్మూర్తి ఆత్రుతగా.

"కాదు నాయనా, భగవంతుడు ... ఏడు కొండలవాడా—వెంకటరమణా .... మా అబ్బాయిని మళ్లా మామూలు మని[illegible] చెయ్యి .. " అని దణ్ణం పెట్టుకుంది

"నేను చెప్తాను వాడికి సావిత్రి వంటి మంచి పిల్లను చూడండి వెంటనే పెళ్లి చేదాం" అని 'శేఖర శయనాగారానికి' దారితీశాడు రామ్మూర్తి.

గదిలోకి వస్తూనే రామ్మూర్తి ప్రారంభించాడు.

"శేఖరం—నువు విచారించకు. నేను చెప్పింది విను 'ఎంతవారికిగాని దైవ మలంఘ్యము ప్రాప్తించిన వ్యసనమునకు ప్రతీకారము విచారింపవలె గాని, రిచ్చపడి యుండ దగదు. .' అని మనం మిత్రలాభములో చదువుకొన్నాము. ఎంతటి వారికైనా కష్టాలు తప్పవు వచ్చిన కష్టాలను దాటగల్గటమే మానవ లక్షణం. కష్టసుఖాలు కావడి కుండలు. సుఖదుఃఖాలు లేనిదే మానవజన్మ పూర్తి కాదు వెలుగునీడలవలె ఈ సుఖదుఃఖాలు మానవ జీవితంలో పగలూ రాత్రులవలె .... "

"దేనికయ్యా ఈ ఉపోద్ఘాతం ?" అని అరిచాడు శేఖరం

"నువు లేవకు. కూచునే ఉండు ఏంలేదు . సావిత్రేం పెద్ద రంభ కాదు, ఉర్వశంతకన్నా కాదు, మేన కంతకన్నా కాదు ... "

"అనవసరంగా నువు సావిత్రిని ... "

"చెప్పింది విను సావిత్రిని మించినవాళ్ళ ఈ లోకంలో లక్షల మంది ఉన్నారు."

"ఉంటే ఉండనీ. అంతమంది నా కెందుకు ?"

"మధ్యలో రాకు" అని, రామ్మూర్తి లేచి—నెమ్మదిగా నాలు గడుగులు ముందుకు నడిచి—ఆగి — కుడిచేతిని కుర్చీమీద ఆనించి — గోడ వంకే చూస్తూ— "నువ్వు సావిత్రిని మరిచి పోవాలి శేఖరం" అన్నాడు గంభీరంగా.

"నేనా—అసంభవం ! ఐనా ఏమిటది ? స్నేహితుడివనీ, నాకు న్యాయం చేస్తావనీ, నన్ను ఉద్ధరిస్తావనీ, నా మొరంతా నీకు చెబితే చివరకు నువ్వనేది ఇదా ! వెళ్ళు .... నీ ముఖం నాకు చూపించకు ... కృతఘ్నుడా !"

"సంగతి విన్నా శేషూ! సావిత్రి నీకంటే పెద్దదిరా "

"ఆ!"

"అవున్నా—పైగా ఆమెకు పెళ్లి కాబోతోంది. శుభలేఖలు అచ్చేయించేశారు "

"ఆ!"

"ఆ అందుకనే నువ్వు ఇంకో అమ్మాయిని చేసుకుందువుగాని."

"నువ్వే చేసుకో. నాకొద్దు ... నాకొద్దు . . సావిత్రీ ! ." అని శేఖరం ఒకసారి కేకపెట్టి దిండుమీద తల బాదుకుని, ఏడవసాగాడు.

ఓ నిముషం ఏడ్చి— తిపీమని లేచి వించుని—

"పెద్దయితే ఏం—తప్పా ! రాముడి కంటె సీత పెద్దది కాదూ, బలరాముడి కంటె రేవతి పెద్దది కాదూ . సునిల్‌దత్ కంటే నర్గిస్ పెద్దది కాదూ .. "

రామ్మూర్తి మాట్లాడలేదు

"మాట్లాడవేం ?"

"ఇవన్నీ ఒప్పుకున్నా—శుభలేఖలు వేయించేశారుగదయ్యా !"

"అవన్నీ చింపి పారేస్తే సరి !"

రామ్మూర్తి నవ్వాడు "నువ్వా శుభలేఖలు చింపెయ్యగలవు గాని, ఆ వివాహమనే కాగితాన్ని చింపెయ్యలేవు నాయనా" అన్నాడు

"ఛీఛీ ఆడదాన్ని నమ్మరాదు సావిత్రి నన్ను మోసం చేసింది ... నన్ను మోసం చేసింది ... మోసం చేసింది . సం చేసింది . చేసింది . సింది .. " అంటూ కుమిలి కుమిలి దుఃఖించసాగాడు శేఖరం. ప్రక్కనే కూచుని రామ్మూర్తి శేఖరం వీపుమీద చేత్తో చిచ్చికొడుతూ ఉండగా, తల్లిదండ్రులు ప్రవేశించారు

"ఎట్లా ఉంది బాబూ" అన్నాడు తండ్రి.

"శ్ ... కాసేపట్లో నిద్రపోతాడు" అన్నాడు రామ్మూర్తి.

"శబ్దం చెయ్యకుండా వెళ్లిపోవే" అన్నాడు భార్యను.

"నా తండ్రిని నేను చూడొద్దా" అన్నదామె ఏడుపు ఆరంభించబోతూ.

"చూద్దురుగాని—టిక్కెట్టేం లేదు ఇప్పుడిక్కడ ఏడవకండి వాడు బాగానే ఉన్నాడు" అన్నాడు రామ్మూర్తి

ఆమె వెనకాలే భర్త వెళ్లిపోయినాడు

కొన్నిదినాల అనంతరం—

"పెళ్లి జరిగిపోతోంది—నా సావిత్రికి . నా సావిత్రికి .... " అంటూ శుభలేఖ చూస్తూ ఏడవసాగాడు శేఖరం. సరిగ్గా ఇంకో ఆరేడు నిమిషాల్లో, పుస్తె కడతాడు. వాడెవడో, వాడు . వాణ్ణేతన్నాలి .... నా సావిత్రిని నాకు కాకుండా చేస్తున్నాడు ...... "

శేఖరం చెవుల్లో మంగళ వాయిద్యాలు ఘోషించసాగిన్నై. సావిత్రి పెళ్లి కూతురు ముస్తాబులో వయ్యారంగా కూచుని, మధ్య మధ్య తన భర్తకేసి చూస్తోంది సావిత్రి వంటి అందగత్తెను పొందబోతున్నందుకు ఆ భర్త మరింత మురిసిపోతున్నాడు . మంగళ వాయిద్యాలు తారస్థాయిలో వినిపించసాగిన్నై. శేఖరం రెండు చెవులూ మూసుకున్నాడు ... ఎట్లా . తన సావిత్రి తనకు కాకుండా పోతోంది . ఈ పెళ్లి జరగాల్సిందేనా... ఏ గాలివానో వచ్చి ఆగిపోరాదూ ... దేవుడా ! ఐదు నిమిషాల్లో గాలివాన తెప్పించరాదుటయ్యా నీకో నమస్కారం పెట్టుకుంటాను ! లేకపోతే, ఉన్నట్టుండి అక్కడికి వెళ్లి సరిగ్గా తాళి కట్టబోతున్న సమయంలో "ఆ—పం—డి" అని కేకపెడితే ?—పెడితే ఆపుతారు అనుకుందాం. తర్వాత జరిగేది ? ఎందుకాపా రంటారు. సావిత్రి నా భార్య అంటాను ... అంటే పిచ్చివాడు అని అంతా తనను

బయటకు తోసేస్తారు కుర్ర వెధవలు 'మజ్నా మూరో' అని రాళ్ళేసి చావగొడతారు ! . ఇదేం లాభంలేదు .... ఒకవేళ సావిత్రే ఈ పెళ్లి జరగడం ఇష్టంలేక పీటలమీద కూచోకపోతేనో ! ఆ పెళ్లి దుస్తులతోనే దొంగతనంగా పారిపోయి ఏ రైల్లో ఎక్కిపోరాదా, ఆ రైలు పెట్టెలో తనే ఉండరాదా ! ఆ గదే రైలుపెట్టయింది కాస్సేపు సావిత్రీ తనూ . పెద్ద శయనాగారం అయింది .... తోట అయింది . . పూలవనం ఐంది ... ఈలోపల అక్కడ పెళ్లి అయింది ! చేతి గడియారం చూసుకుని శుభలేఖ నేల పారేసి భోరు మన్నాడు.

శేఖరం ఆరాత్రి భోజనం చెయ్యలేదు. కాఫీని పాలు తాగి పరున్నాడు. రాత్రంతా నిద్ర లేదు. ఆలోచనలు .... కలలు . వూహాలు 'తనువులు వేరైనా మన మనసు లొకటే గదా ! అని కలవరింతలతో తెల్లారింది లేచి బయటకు వచ్చాడు. ప్రాకారంతా దెయ్యాల దిబ్బల్లే ఉన్నది. ఇళ్లన్నీ కూలిపోయి ఉన్నై చెట్లు చచ్చిపోయాయి. ఎక్కడ గాలి లేదు. అంతటా గాలివాన ! .. నీరు . సముద్రాలు .... దిబ్బలు .. నదులు .... .... ఎండలు ... ప్రవాహాలు . భూమి బీటలు వారుట .. రాబందులు శవాలు అంతా ఒక 'అతివాస్తవిక' చిత్రమై గోచరించింది ఇక తను చెయ్యాల్సిందేమిటి—చావాలి ! అంతే ! సావిత్రి లేని ఈ జీవితం తన కెందుకు ! వద్దు ! అద్దంలో చూసుకొన్నాడు. జుట్టు రేపుకొన్నాడు ... చొక్కా వోమూల చింపుకున్నాడు . కళ్ళు తేలవేశాడు . .. మేడమెట్లు దిగి ఎవరూ చూడకుండా వెళ్లి తోటలో చెట్టుకింద కూచున్నాడు. "హాం" అన్నాడు అది తూచుకుని చూసుకున్నాడు ఆరు కిలోల బరువుంది చాలదని మరో "హాం" ఇచ్చాడు ఇది ఆరు టన్నులుంది ! 'హాం హాం హాం హాం హాం . " అని నవ్వాడు క్రింద ఇసుకలో చూపుడు వేలుతో 'సావిత్రి' అని రాశాడు . చెరిపాడు ... రాశాడు

శేఖరానికి అక్కడ ప్రశాంతత కనిపించలేదు. మేడెక్కి పళ్ళు తోముకొని, మొహం కడుక్కొని స్నానం అదీ చేశాడు—కడుపుకు ఆకలవుతోంది గదా అని దానికొక్కస్త టిఫిన్ పడేశాడు ఈ బీభత్స జనాభా గలాభాల వాతావరణం నుంచి దూరంగా ఎక్కడికన్నా పోవాలి ! ...

వెళ్లి వెళ్లి, వెళ్లి వెళ్లి, ఊరవతల శ్మశానం చేరుకొన్నాడు. 'ఆఖరికి అందరూ ఇంతేగదా, నేను యింతేగదా' అనుకున్నాడు శ్మశానం అంతా పరికిస్తూ ... తను ఎక్కడేనా కూచోవాలి. ఏ చెట్టు కిందేనా ప్రశాంతంగా కూచోవాలి ... అన్నట్టు—చెట్టు మామూలుగా ఆకులూ, అలములతో వుంటే ఎట్లా ? . . ఎండి మోడై ఉండాలి! అంతా వెతికాడు ఎక్కడా కనిపించలేదు ఒక అతను ఎవరో వస్తూవుంటే అడిగాడు—"ఇక్కడెక్కడయినా ఎండిపోయిన మోడుచెట్టును చూశారా?'

"చూడలేదండీ ఈ వూళ్లో ఆ చెట్లు లేవు గాని, ఇక్కడికి ఉత్తరదిశగా ఆరుమైళ్ల దూరం పోతే ఒక అమ్మవారి దేవాలయం కనిపిస్తుంది. ఆ ఆలయానికి దక్షిణ మూలన పెద్ద వనం ఒకటి కనిపిస్తుంది. ఆ వనంలోంచి పోతే తూర్పు పడమరలకు మధ్యగా కాబోలు, వో మోడుచెట్టుండా అని నా అనుమానం. సరేగాని, అగ్గిపెట్టె ఉంటే యిస్తారూ ?"

"తీసుకురాలేదండీ."

అతను వెళ్లిపోయాడు. వెళ్లిపోయిన వెంటనే శేఖరానికి భయం వేసింది. అగ్గిపెట్టె అడిగాడు కదా, దెయ్యం కాదుగద ! దెయ్యాలే అగ్గిపెట్టె లడుగుతాయి. పైగా ఇది దెయ్యంపేట. శేఖరం వెనక్కు తిరిగి చూడకుండా గబగబా శ్మశానం దాటాడు. చుట్టూ చూశాడు. అన్నీ పచ్చగా ఉన్న చెట్లే కనిపిస్తున్నాయి. కాలం కాని కాలంలో ఈ సావిత్రికి పెళ్లయిందేం ఖర్మ—అనుకున్నాడు. కాస్త దూరంలో చిన్న మోడు ఒకటి కనిపించింది. ఏం లాభం—క్రింద కూచోటానికి అంతా బురద ! ఒక రాయి ఏదన్నా వేసుకుని కూచుందామని, చుట్టూ ఎంత వెదకినా, దాని దుంపతెగ—ఒక్క రాయీ దొరికి చావలా. ఇంకేం చెయ్యాలి? ఎట్లా తన జీవితం గడవాలి ? .... మోడుచెట్టు నీడలోన గడపరాని కడవరాని ఈ జీవితం వృథా ! వృథా ! ...

రాళ్ళు కనిపించకపోయినా శేఖరానికి దూరంగా పుల్లలు ఏరుకుంటూ నలుగురు అయిదుగురు కుర్రాళ్ళు కనిపించారు కనిపించట మేమిటి—బ్రహ్మాండమైన వూహ మెరిసింది "కుర్రాళ్ళూ" అని పిలిచాడు. వాళ్లొచ్చారు

"ఇదిగో, ఈ రూపాయి మీరంతా పంచుకుని, వోపని చెయ్యాలి, చేస్తారా ?"

"చేస్తాం, చేస్తాం"

"ఇదిగో, ఇక్కడీ చెట్టుంది చూశారా— ఈ చెట్టెక్కి మీరు ఆ ఆకులూ అలములూ, కొమ్మలూ అన్నీ పీకి పారెయ్యాలి పారేసి, చెట్టును మోడును చెయ్యాలి"

"ఓ" అని వాళ్లంతా చెట్టెక్కారు. చేతి కందిన ఆకులూ, కొమ్మలూ లాగి పారెయ్యసాగారు

"ఇదిగో అబ్బాయిలూ ! మరీ ఆ పెద్ద కొమ్మలు విరవకూడదు. ఆకులు మాత్రం లాగేసి అవి అట్లానే ఉంచండి. చిన్న చిన్న కొమ్మలన్నీ లాగెయ్యండి ఆఁ .... అట్లా . అట్లా ..." అంటూ కిందపడ్డ ఆకుల్నీ కొమ్మల్నీ తను దూరంగా విసిరెయ్యసాగాడు

కాస్సేపటికి వాళ్ళు కిందికి దిగి—"ఐపోయింది రూపాయివ్వండి" అన్నారు. శేఖరం యిచ్చేశాడు

"ఇంకో రూపాయిస్తే ఆ చెట్టు కూడా పీకి పోగు పెడతాం" అని వో కుర్రవా డన్నాడు.

"ఇంకొద్దురా నాయనా. వెళ్లండి" అన్నాడు శేఖరం వాళ్ళు వెళ్లిపోయాక చెట్టుకేసి చూసి గొణుక్కున్నాడు—"పిల్ల మొహం ఈడ్చా రూపాయీ పట్టుకుపోయి, అక్కడక్కడ ఆకులుంచేశారే వూఁ, కానీ—గుడ్డిలో మెల్ల" అని కింద చతికిలబడ్డాడు సావిత్రి గుర్తొచ్చింది 'హాం' అన్నాడు ఫైనల్‌గా. సావిత్రి పేరు కింద రాశాడు. చెట్టుకు జేరబడ్డాడు. వీపున ఏదో


నరము పూర్తి అమ్మకం
కాశ్మీరి శాల్వాలు


అందమైన రంగులలో, ఒకటి రూ. 6 వంతున అమ్మబడును. ఒక ఎలెక్ట్రిక్ హీటర్ ఉచితంగా రెండు శాల్వలు కొన్నవారికి యివ్వబడును. పోస్టేజి రూ. 1-50 స్టాకు కొద్దిగా వుంది. నేడే ఆర్డరు చేయండి
ANGORA FABRICS (A.P-W)
Kirti Nagar, N.Delhi-15.

క్రమంతప్పక వాడండి
నీమ్ టూత్‌పేస్ట్
ఆధునిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన ఔషధము లన్నింటితో కలసి, వేపలోని శక్తివంతమైన భాగములన్నియు పొందియున్న ఒకే ఒక టూత్ పేస్ట్


కలకత్తా కెమికల్ కలకత్తా-29
దక్షిణ ఇండియా ఆఫీసు
6/149 బ్రాడ్వే, మద్రాసు-1.

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

**తొలకరి చినుకులు**




జ్ఞాపకమున్నదా—మండు ఎండలకు మాడి పోయిన పిపాస పీడిత భూతలంబున తొలకరి చినుకులు వెల్లివిరిసిన సుమజాలంబు వగిది విదజల్లిన సుదినం? ఆ వుదారశీతల తుషారధారలకు భూదేవి మనోల్లాసం పొంగి పొరిలినది అట్టి నిర్మల శీతల మనోల్లాసమును లక్మె టాల్కమ్ పౌడర్ వల్ల మీరనుదినంబును పొందగలుగుదురు ప్రాతఃకాలపు స్నానానంతరం శరీర మంతటా లక్మె టాల్కమ్ పౌడర్ రాసుకొని రోజల్లా సువాసనతో హాయిగా ఉండగలరు.

సౌందర్యకర హిమబిందువు

లక్మె

లక్మె ఒక టాటా ప్రోత్సాహితము

LKY-13T-TEL

# చంద్రశేఖరుని కథ

గుచ్చుకుంది. ఈ వెధవ చెట్టు ఒకలా ఉగలదే తాయా అనుకున్నాడు

"సా. వి. . త్రి .' అన్నాడు గట్టిగా.

దూరంగా నది ప్రవహిస్తోంది. పిట్టలు అరుస్తున్నై. చాకలివాళ్ళు గుడ్డ లుతికే శబ్దం వినిపిస్తోంది .. మోడుచెట్టు కింద శేఖరం కదిలి, కాస్త సర్దుకుని నిట్టూర్చాడు. 'సావిత్రీ' అన్నాడు. ఏమిటోలా కనిపించింది. ఎంతసేపని తనిట్లా సావిత్రీ సావిత్రీ అనుకుంటూ కూచోటం! ఇట్లా తను ఒంటరిగా ఈ నిర్జనప్రదేశంలో సావిత్రీ అంటూ ధ్యానం చేస్తూంటే కొంపదీసి ఆ పాత సావిత్రి ప్రత్యక్షం కాదుగదా! శేఖరానికి చిరాకేసింది. 'ఇదేం బాలేదు' అనుకున్నాడు ఇక ఐడియా తట్టింది ఇట్లా పగలు కాకుండా, అర్ధరాత్రివేళ, నడిరోడ్డు మధ్య, దీపస్తంభం కింద కూచుని, కుక్కను పట్టుకుని—'జగమే మాయా, బ్రతుకే మాయా' అని పాడితే! అది కొంత బావున్నట్టు తోచింది కాబోలు—శేఖరం లేచి యింటి దారి పట్టాడు!

ఆ మర్నాడు సావిత్రి అత్తవారింటికి పోతూ ఉంటే వీధి చివరన నించొన్న శేఖరం కళ్ళు తుడుచుకుంటూ 'పయనమయ్యే ప్రియతమా, నను మరచిపోకుమ" అన్నాడు—మాట వరసనీ పాట వరసన పాడదాం అనుకుంటూవుంటే, ఎవడో వో బాటసారి ప్రత్యక్షమై అతన్ని నోరు మెదపనివ్వకుండా చేశాడు సావిత్రి వెళ్ళిపోయింది! ఆమెను చూడాలంటే ఆ అత్తవారి వూరేదో కనుక్కుని అక్కడికి పోవాలి శేఖరం వెనకాలే వెళదా మనుకున్నాడు. వెళ్ళి ఏం ప్రయోజనం! ఈ మధ్య దారిలో ఎడారా ఏమన్నానా—ఇద్దరూ ఇసుక తుఫానులో చెయ్యీ చెయ్యీ పట్టుకుని చచ్చేందుకు!

కొన్నాళ్ళు గడిచింది. శేఖరం ఎవరితోనూ సరిగ్గా మాట్లాట్టంలేదు—అన్నం తినటంలేదు—నిద్రపోవటమూ లేదు చదువుకు ఏనాడో నామం పెట్టేశాడు కనీసం పత్రికల్లో ప్రేమ కథలు కూడా చదవటంలేదు! అంతా దిగులు వ్యథ. జీవితం వృథా! తల్లీ దండ్రీ రామ్మూర్తీ అందరూ ఎంతో చెప్పారు. అందరికీ ఒకటే సమాధానం—'సావిత్రి'.

"నా బాబుకు ఆ రాక్షసేదో మందు పెట్టింది. లేకపోతే ఇంతగా పిచ్చివాడై పోతాడా! నా బాబును రక్షించు నారాయణమూర్తీ" అని అతని తల్లి బావురుమంది.

"నాన్నా నువు సావిత్రిని మరిచిపోరా ఆమె ఇంకోరి భార్యరా. పైగా నీకంటె పెద్దదిరా" అన్నాడు తండ్రి

"ఆ సావిత్రిని నాకంటె వో సంవత్సరం ముందుగా ఎందుకు పుట్టించావయ్యా వో బ్రహ్మదేవుడా" అని అరిచాడు శేఖరం

"నువ్వు అట్లా బెంబేలు పడరాదు శేఖరం! ఐందేదో ఐంది. నువు సంతోషంగా, హాయిగా, సుఖంగా ఉండాలి రా, ఏ సినిమాకో పోదాం" అన్నాడు రామ్మూర్తి.

"పోనీ నా బ్రతుకే ఒక సినిమా. ఇక ఈ జీవితం ఇంతేరా రామ్మూర్తీ. నా కింక బ్రతకాలని లేదు ....."

"బాబూ" అంది వాళ్ళమ్మ.

"నాయనా" అన్నాడు తండ్రి.

"శేఖూ" అన్నాడు రామ్మూర్తి.

కిటికీ దగ్గరనుంచుని బయటి వాతావరణాన్ని చూడటం తప్ప సమాధానం ఇవ్వలేదు శేఖరం

ఆ మర్నాడు రామ్మూర్తి శేఖరం తండ్రీ వాళ్ళంతా కూచుని ఆలోచించి, శేఖరానికి వెంటనే పెళ్ళిచెయ్యాలని తీర్మానించారు. చక్కని పిల్లను చూసివచ్చారు. శేఖరంతో ఆ మాటఅంటే అటువంటి మాట గనక మళ్లీ మాటాడితే మాట దక్కదన్నాడు.

"ఎట్లాగయ్యా రామ్మూర్తీ" అన్నాడు తండ్రి.

రామ్మూర్తి గంటసేపు అటూ యిటూ తిరిగి ఆలోచించి తలబ్రద్దలు కొట్టుకుని, వో వ్యూహ పన్నాడు. పన్ని ముసలాయన చెవిలో చెప్పగా ఆయన ముఖం వికసించింది.

"ఒరేయ్ శేఖరం—నీ వ్యవహారం నాకేం నచ్చలేదు. నేను సాక్షాత్తూ నీ తండ్రిని. నన్నూ నా మాటనూ ధిక్కరిస్తున్నావు" అన్నాడు కోపంగా.

"నాన్నా"

"నాన్న !. . . . ఇకనుంచి నేన్నీకు నాన్ననూ కాను — నువ్వు నాకు కొడుకువూ కావు నాకు కొడుకు పుట్టనేలేదనుకుంటాను"

"నాన్నా"

"నాన్న ! . . . నీకు నాన్న కావాలనివుంటే నాన్న మాట విని పెళ్ళి చేసుకో లేదా ఈ ఆస్తిలో నీకు దమ్మిడీరాదు !" అని చరచరా నిష్క్రమించాడు ముసలాయన

"నాన్నా" అని చేతులు చాచి శేఖరం ఆయన వెనకే వెళ్ళి "నాన్నా" అని గుమ్మంమీదపడి ఏడిచాడు. ఆ వెంటనే శేఖరం విస్తుపోయాడు తన తండ్రికి ఇంత కోపం రావటం తను ఎప్పుడూ ఎరగడు. ఎప్పుడూ లేనిది హఠాత్తుగా ఆయనకు తనమీద ఇంత కోపం వచ్చిందంటే తను అంత కోపం తెప్పించాడన్నమాట అందువల్ల ఆయన అన్నంత పనీ చేసి తీర్తాడు ఈ ఆస్తి తనకు ఇవ్వకపోతే రేప్రొద్దున్న తను దేశదేశాలూ ఎట్లా తిరగటం! ఒంటరిగా ఒక్కడూ సోఫాలో కూర్చొని నృత్యాలు అయిష్టంగా చూచి, వాళ్ళకు డబ్బూ అదీ ఎట్లా ఇవ్వటం! ఈ తండ్రి ఉన్నవాడున్నట్టుండక—గట్టి చిక్కు తెచ్చిపెట్టాడే! శేఖరం చాలాసేపు ఆలోచించి, ఒక నిర్ణయం చేసుకొన్నాడు తను ఆ అమ్మాయిని పెళ్లాడేస్తాడు పెళ్ళాడితే వచ్చిన నష్టం ఏముంది! దానివల్ల తన ఆస్తి తనకు దక్కుతుంది ఆ పిల్లను ఇంట్లో పడేసి, తను ఎన్ని దేశాలయినా తిరగవచ్చును అందువల్ల 'చేసుకుంటాలే' అని చెప్పదలచుకుని, వాళ్ళ నాన్న దగ్గరకు వెళ్ళి — "చేసుకుంటాను" అన్నాడు

"ఏమిటి — ప్రాయశ్చిత్తమా"

"కాదు — పెళ్ళి"

వాళ్ళ నాన్నకి ఆశ్చర్యంవేసి "ఎవర్ని ?" అన్నాడు

"అదే నువు స్థిరపరిచానన్నావుగా ఆ అమ్మాయిని"

"ఒహో" అనుకుని "ఆహా" అనుకున్నాడు. ముసలాయన తలతాటిస్తూ.

"నువు చెప్పిన వ్యూహ దివ్యంగా పని చేసిందయ్యా రామ్మూర్తీ. వాడు పెళ్ళికి ఒప్పుకున్నాడు. బలే నాటకం ఆడించావు. ఇందా కాఫీ తాగు" అన్నాడు ముసలాయన రామ్మూర్తి రాగా. "థాంక్స్" అన్నాడు రామూర్తి రెంటికీ చెందేట్లు.

ఒక గొప్పింటి అమ్మాయిని, చక్కనిదాన్ని తీసుకొచ్చి కడు వైభవంగా పెళ్ళి చేశారు శేఖరానికి. ఆ వైభవాన్ని ఒక్క ముక్కలో చెప్పాలంటే—పెళ్ళికొచ్చినవారికి తాంబూలాలు ఇవ్వటానికి—మూడు వేల వందల తమలపాకులు ఖర్చయినాయట! పెళ్ళి కూతురు పేరు రత్నం.

"అందంలోనూ, గుణంలోనూ, పేరులోనూ రత్నమే" అన్నది శేఖరం తల్లి. పెళ్ళి జరిగిన మూడు రోజులకు శోభనం ఏర్పాటు చేశారు. సాయంత్రమే గైరుహాజర్రైపోయాడు పెళ్ళి

---

ఒక ధనవంతుడు, ఆయన కొడుకు ఒకసారి ఒక పెద్దపట్టణం పనిమీదవెళ్లారు. కొడుకు ఒకపెద్ద హోటల్లోను, తండ్రి ఒక చిన్న హోటల్లోను బస చేశారు. ఈ విషయం తెలుసుకుని ఒక పెద్ద మనిషి ఆశ్చర్యంగా ఆయన్ను "ఏమిటండీ విచిత్రంగా వుందే," అని అడిగాడట. దానికి తండ్రి నవ్వుతూ "ఇందులో ఆశ్చర్యపడటానికి ఏమీలేదు. బాగా సంపాదించి ఇవ్వడానికి మా వాడికి తండ్రి వున్నాడు. మరి నాకు లేడుగా" అన్నాడు.

ఎం. ఆర్. విశ్వేస్ (వస్ట్ బొకారో)

---

కుమార్డు! అందరూ నచ్చచెప్పి తీసుకొచ్చారు. ఏదో ఆస్తికోసం అని పెళ్ళి చేసుకుంటే, శోభనం ఏర్పాటుచేసి మా యిద్దర్నీ ఆ గదిలోపెట్టి తాళం వేస్తారుట—అనుకున్నాడు కోపంగా ఏం చెయ్యాలో అతనికి పాలుపోలేదు "సావిత్రీ సావిత్రీ" అన్నాడు

"ఈ బ్రతుకు ఇంత దుర్భరంరా రామ్మూర్తీ. ఈ అమ్మాయితే నేను కాపురం చెయ్యలేను. ఈ రాత్రితో నా జీవితం ఆఖరు. ఏ బావిలోనో పడి చస్తాను ఆ రత్నం నాకొద్దు.. " అని అరిచాడు

"నీకు దిగులు తగ్గుతుందని పెళ్ళి చేస్తే ఇంకా దిగులు హెచ్చవుతోందేమిట్రా! నీవు అధైర్య పడకు దేవు డిచ్చిన భార్య—ఈమె కాదనకు" అన్నాడు రామ్మూర్తి అతను ఎంత చెప్పినా శేఖరం వినలేదు నిజంగానే భోరున ఏడిచాడు

"వీడు మరీ పిచ్చెత్తిపోతున్నాడండీ — జాగ్రత్తగా చూసుకోవాలి ఇంతకూ ఆ యిల్లాలు ఏం నోచుకుందో !" అన్నాడు విచారంగా రామ్మూర్తి శేఖరం తండ్రితో.

"నన్ను ఇంకేం చెయ్యమన్నావయ్యా ?" అన్నాడు ముసలాయన గుడ్లలో నీళ్ళు తిరుగుతూ

పూల పాన్పుమీద శేఖరం దిగులుగా కూచుని వుండగా దేదీప్యమానంగా వెలిగిపోతూ రత్నం గదిలో అడుగుపెట్టింది. ఆమె వంక శేఖరంచూచి 'సావిత్రీ' అంటూ లేచి వచ్చి—'నువ్వా' అని, కాస్సేపు అక్కడే నించుని—వెళ్ళిపోయాడు. రత్నం మాట్లాడలేదు. అట్లాగే నించునివుంది. కిటికీదగ్గర నుంచుని బయట వెన్నెల చూస్తున్న శేఖరం అమాంతం రత్నం దగ్గరకొచ్చి—

"అమ్మాయ్! నువు అభమూ శుభమూ ఎరుగని దానివి నా యిష్టం లేకుండా నీకీ పెళ్ళి చేశారు. నా మనస్సంతా ఇంకో అమ్మాయిపైనవుంది. నిన్ను నేను అన్యాయం చేస్తున్నానని నువ్వు అనుకోవచ్చును. ఇటువంటి పాపి బ్రతికేకంటే చావటం మేలు. ఏ బావిలోనో పడి చస్తాను. నావల్ల నీకు అపకారం జరిగినందుకు నన్ను క్షమించు. నా కీ జీవితం ఇంక దుర్భరం......దుర్భరం...." అంటూ తలుపు తీసుకుని చరచరా బయటకు వెళ్ళిపోయినాడు! "ఏమండీ, ఏమండీ" అంటూ రత్నం కూడా అతని వెనక పడింది.

కాస్సేపు పోయాక తన కుమారరత్నం, కోడలు రత్నం ఎట్లావున్నారో అని ముసలాయన ఆ ప్రాంతాలకు రాగా, గది తలుపులు బారుగా తీసివున్నై. లోపలకు చూస్తే ఎవరూ లేరు 'నాన్నా' అని పిలిచాడు ఆత్రుతగా. 'బాబూ' అన్నాడు ఇంకా ఆత్రంగా. ఈ కేకలకు అతని భార్య కూడా లేచి వచ్చింది

"ఏమేవ్—అబ్బాయి కనిపించటంలేదే" అన్నాడు కాళ్ళు తడబడుతూ

"ఆఁ! నాయనా, నాయనా ....." అని ఆమె యిల్లంతా పరుగెత్తసాగింది.

"సాయంత్రం అంతా చచ్చిపోతాననే అంటున్నాట్ట నా తండ్రి, ఏ అఘాయిత్యం చేశాడో!" అని ముసలాయన భోరు భోరున ఏడుస్తూ పెరటి తలుపులు తీసివుండటం గమనించాడు. "వాడితోపాటు ఇదీ బావిలో దూకిందా భగవంతుడా' అని ఆత్రతగా పెరటి గుమ్మం దాటబోయి టక్కున ఆగాడు.

బావి దగ్గరగావున్న కొబ్బరి చెట్టుకింద, చందమామ వెలుగులో శేఖరం గుండెలమీద జేరబడి రత్నం చందమామ చూస్తోంది ఆమె మెడలో రెండు చేతులూ వేసి, దగ్గరగా లాక్కుంటూ—"నువ్వుండగా ఆ చందమామ అనవసరం రత్నం" అన్నాడు శేఖరం

ఈ దృశ్యం చూసిన ముసలాయనకు నూపిరి ఆడలేదు కలా, నిజమా అనుకుంటూవుంటే రత్నాన్ని తన వేపుకు తిప్పుకుని ఆమె గడ్డంకింద చెయ్యిపెట్టి, శేఖరం తన ముఖం దగ్గరకు లాక్కుంటూవుండగా ముసలాయన సిగ్గుపడిపోయి, చట్కున వెనక్కు తిరిగాడు అప్పుడే అక్కడికివచ్చి ఈ దృశ్యంచూసి విస్తుపోతున్న అతని భార్య కనిపించింది "నరునూ" అని రపీమని ఆమను కావలించుకున్నాడు ముసలాయన—అమిత గాఢంగా. ★